# జనవాహిని



ఆయన ప్రత్యేకమైన వ్యక్తి

8లో

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -60 ఆదివారం 10 -12-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

# ఉచితబస్సు ప్రయాణ పథకం ప్రారంభం

## అసెంబ్లీలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్





హైదరాబాద్,డిసెంబర్9 **జనవాహిని**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసనసభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. ఇదే సందర్భంలో వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ పక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామ న్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించ వచ్చున్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణ నుంచి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.



# 7.7శాతానికి

## చేరువగా జిడిపి

### ఇన్ఫిట్ ఫోరమ్ సదస్సులో ప్రధాని

### అత్యంత ప్రజాదరణ నేతగా ఎదిగిన మోడీ

న్యూఢిల్లీ,డిసెంబర్9 **జనవాహిని**

భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబింబం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ÷నాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్‌ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు.



2లో

## తడిసిన ధానయం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

నష్టపోయిన రైతుల్లో తీవ్ర ఆందోళన



2లో

## ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

# ప్రమాణ స్వీకారం చేసిన 101 మంది ఎమ్మెల్యేలు



హైదరాబాద్ : **జనవాహిని**

తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ..ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మె ల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 61 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్‌తో కలిపి మొత్తం 101 మంది ప్రమాణం చేశారు.

**ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..**



రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు, మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



3లో

## మంత్రులకు శాఖల కేటాయింపు

- ఆర్థికశాఖ మంత్రిగా భట్టి విక్రమార్క
- రెవెన్యూ, సమాచారశాఖ మంత్రిగా పొంగులేటి
- ఐటి, శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్ బాబ



2లో

## బిఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు

# రైతుబంధుపై స్పష్టత ఇవ్వండి

## ఎప్పటిలోగా జమచేస్తారో చెప్పండి - అప్పుడే విమర్శలు మొదలు పెట్టిన హరీష్ రావు

హైదరాబాద్,డిసెంబర్9 **జనవాహిని**

అధికారం పక్షమైనా.. ప్రతిపక్షమైనా ఎప్పటికీ తాము ప్రజల పక్షాన నిలబడుతామని మాజీ మంత్రి హరీశ్‌రావు తేల్చిచెప్పారు. అధికారం లోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారని..రైతుబంధు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూనే రైతుబంధుపై ప్రశ్నలు వేశారు.. రైతాంగం అంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచిచూస్తోందని తెలిపారు. వడ్లు అమ్ముకొకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు.. రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు. ప్రభుత్వం నుంచి కొంత స్పష్టత కావాలని.. విమర్శలు చేయడానికి తాము రాలేదన్నారు. వ్యవసాయ పెట్టుబడిపైన ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. ఓ వైపు వర్షాలు పడుతున్నాయని.. బోనస్ యెప్పుడు ఇస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పారని.. డిసెంబర్ 9న ఇస్తామని చెప్పింది కానీ ఇవ్వటం లేదని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నవంబర్ చివరి వారం డిసెంబర్ మొదటి వారంలో వేశామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. యాసంగి పంట వేసే సమయం వచ్చిందని.. దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. డిసెంబర్ 9 వచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని హరీష్‌రావు నిలదీశారు.



# నలుగురు సిఎంల వద్ద పనిచేసిన అనుభవం

## అందరిలో సీనియర్‌గా తుమ్మల రికార్డు - తొలిసారి డిప్యూటి సిఎంగా భట్టి -గతంలోనూ ఐటిశఖ ను నిర్వహించిన శ్రీధర్ బాబు

హైదరాబాద్,డిసెంబర్9 కాంగ్రెస్‌లో ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మల్లు భట్టి విక్రమార్క తొలిసారి కేబినేట్‌లో చేరారు. ఇక రేవంత్ నేరుగా సిఎంగా పదవిని అంకరించారు. అన్నింటికి మించి తుమ్మల నాగేశ్వర రావు పలువురు సిఎంలతో పనిచేసిన అనుభం ఉన్న నేతగా, సీనియర్‌గా ముందు వరసలో ఉంటారు. భట్టి విక్రమార్కకు... తొలిసారిగా మంత్రి పదవి దక్కింది. 2009లో తొలిసారిగా మధిర నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014, 2018 ఎన్నికల్లోనూ మధిర నుంచి గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఇప్పుడు 2023లోనూ మధిర ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 నుంచి 2011 వరకు చీఫ్ విప్‌గా పనిచేశారు భట్టి విక్రమార్క. 2011 నుంచి 2014 వరకు డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. 2018 నుంచి తెలంగాణ అసెంబ్లీలో సీఎల్పీ నేతగా పనిచేశారు. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో డిప్యూటీ సీఎంతోపాటు తొలిసారి మంత్రి పదవి చేపట్టారు. ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను భట్టికి కేటాయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఆర్థిక శాఖ మంత్రిగా హరీష్‌రావు ఉండగా.. విద్యుత్ శాఖ మంత్రిగా జగదీశ్‌రెడ్డి పనిచేశారు. 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వంలో కడియం శ్రీహరి, మహమద్ అలీ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను కూడా కేటాయించారు. తుమ్మల నాగేశ్వరరావు... ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఏపీలో చిన్ననీటి పారుదల శాఖ, ప్రొహిబిషన్, భారీ, మధ్యతరహా నీటి పారుదలశాఖ, ఎక్సైజ్, ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో కేసీఆర్ కేబినెట్‌లో ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో... వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, చేనేత శాఖలను తుమ్మలకు కేటాయించారు. 2014లో వ్యవసాయ సహకార శాఖ మంత్రిగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి, 2018లో వ్యవసాయ సహకార శాఖ మంత్రిగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పనిచేశారు. 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తుమ్మల నాగేశ్వరరావు ఎన్టీఆర్ కేబినెట్‌లో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. 1995లో మరోసారి చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. 1996లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా చేశారు. 1999లో ఎక్సైజ్ శాఖ మంత్రి అయ్యారు. 2001లో రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్క్ చేశారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డికి నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఐటీ, ఇండస్ట్రీస్, అసెంబ్లీ వ్యవహారాలు శాఖ, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, చేనేత శాఖలు, జూపల్లి కృష్ణారావుకు ఎక్సైజ్, టూరిజం, కల్చర్ అండ్ ఆర్కియాలజీ శాఖలు, దామోదర రాజనర్సింహకు వైద్య, ఆరోగ్యశాఖ కేటాయించారు. అలాగే.. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారా శాఖ ఇచ్చారు. పొన్నం ప్రభాకర్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ, సీతక్కకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఇచ్చారు. కొండాసురేఖకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ ఇచ్చారు. కీలకమైన హోంశాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, సాధారణ పరిపాలనతోపాటు కేటాయింపులు జరపని అన్ని శాఖలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరే ఉన్నాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి... 2004లో సీఎం వైఎస్ రాజశేఖర్ హయాంలో తొలిసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2009లో వైఎస్ఆర్ మరణం తర్వాత సీఎం అయిన రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రివర్గంలోనూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పని చేశారు. తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో 2011లో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించారు. 2014 టీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు పనిచేశారు. 2018 బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లు-భవనాల శాఖ మంత్రిగా వేముల ప్రశాంత్‌రెడ్డి ఉండగా... రెండు కేబినెట్లలోనూ సినిమాటోగ్రఫీ మంత్రిగా తలసాని శ్రీనివాస యాదవ్ పనిచేశారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి... ఉమ్మడి ఏపీలో కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో నీటి పారుదల, పౌరసరఫరాల శాఖను ఉత్తమ్‌కు కేటాయించారు. 2014, 2018లో కేసీఆర్ కేబినెట్‌లో నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు పని చేశారు. 2014లో పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఈటల ఉన్నారు. 2018లో సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పౌరసరఫరాల శాఖ బాధ్యతలు చూసుకున్నారు. జూపల్లి కృష్ణారావు.. 2009 నుంచి వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య కేబినెట్‌లలో ఆహార, పౌరసరఫరాలు, 2014లో కేసీఆర్ కేబినెట్‌లో ముందు ఐటీ, పరిశ్రమలు... ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశారు.

## తడిసిన ధానయం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

### నష్టపోయిన రైతుల్లో తీవ్ర ఆందోళన



గుంటూరు,డిసెంబర్9 వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. తాజాగా తుపాన్ ప్రభావంతో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటచేతికి వచ్చే దశలో వరదల్లో పంట యావత్తూ మునిగిపోయింది. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాల్సి ఉంది. నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. ఆర్‌బీకేలలో షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో , అకాల వరదలు, వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సకాలంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు రైతుల నుంచి బస్తా రూ.1100కు కోనుగోలు చేస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోయారు. తడిసిన ధాన్యం విషయంలో సడలింపులు ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

## మంత్రులకు శాఖల కేటాయింపు

- ఆర్థికశాఖ మంత్రిగా భట్టి విక్రమార్క
- రెవెన్యూ, సమాచారశాఖ మంత్రిగా పొంగులేటి
- ఐటి, శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్ బాబు



హైదరాబాద్,డిసెంబర్9 ఎట్టకేలకు మంత్రులకు శాఖలను కేటాయించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖను కేటాయించారు. అలాగే ఐటి, సభా వ్యవహారాలను శ్రీధర్ బాబుకు కేటాయించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించిన సిఎం రేవంత్ కొత్తగా ప్రమాణం చేసిన 11 మంది మంత్రులకు శాఖలు కేటాయించారు. ఢిల్లీ వెళ్లి అధినాయకత్వంతో చర్చించి శాఖలు కేటాయించారు. ఆయా మంత్రులకు శాఖలు కేటాయించినట్టు రాజ్‌భవన్‌కు సందేశం సీఎం కార్యాలయం పంపించింది. సీఎం రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖతోపాటు ఇతర కీలకమైన శాఖలు ఉండబోతున్నాయి. మిగతా మంత్రుల ఖాళీలు భర్తీ అయ్యేంత వరకు ఆ శాఖలు ఆయన చూస్తారు. ఆయన వద్ద మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ,అర్బన్ డెవలప్‌మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్, కేటాయించని విద్య ఇతర శాఖలు కూడా ఉన్నాయి. డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు కీలకమైన శాఖలు కేటాయించారు. ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖ బాధ్యతలను కూడా అప్పగించారు. మిగతా మంత్రులకు కేటాయించిన శాఖలు ఇలా ఉన్నాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డి - నీటిపారుదల, సీఏడీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లై, దామోదర్ రాజనర్సింహా- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి- రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు- ఐటీ, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్ ఇండస్ట్రీస్, కామర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి- రెవన్యూ, హౌసింగ్, సమాచార శాఖలను కేటాయించారు. పొన్నం ప్రభాకర్- రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ,కొండా సురేఖ- ఎన్విరాన్‌మెంట్, అటవీశాఖ, దేవాదాయ శాఖలను, అనసూయ సీతక్క - పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశుసంక్షేమ శాఖలను,తుమ్మల నాగేశ్వరరావు- వ్యవసాయ శాఖ, చేనేత శాఖ, మార్కెటింగ్ కోఆపరేషన్, జూపల్లి కృష్ణారావు- ఎక్సైజ్ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖలను కేటాయించారు.

## మహిళలకు ఉచిత బస్సులను ప్రారంభించి సిఎం, ప్రొటెం స్పీకర్

హైదరాబాద్,డిసెంబర్9 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభిం(ఓచారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు.

2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు.

ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు.

## అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నేతల నివాళి


హైదరాబాద్,డిసెంబర్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమరులకు నివాళులర్పించారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి సహా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆఎస్ఎల్పీ నేతగా పార్టీ అధినేత కేసీఆర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అసెంబ్లీ సమావేశానికి బయల్దేరారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు జోహార్లు.., జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం శాసనసభకు చేరుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్‌ను ఎన్నికున్నట్లు తీర్మానాన్ని స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శికి అందిచనున్నారు. కాగా, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ మరికాసేపట్లో ప్రమాణం చేయించనున్నారు.

## ప్రమాణం చేసిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి



హైదరాబాద్,డిసెంబర్9):తెలంగాణ మూడో శాసన సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణం చేయించారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారు. అనంతరం ఆయన స్పీకర్‌ను కలిశారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణం చేశారు. తర్వాత కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసదుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరయ్యారు.

## హిందూ దేవుళ్లపై పెనుకొండ ఎంఎల్ఏ వివాదాస్పద వ్యాఖ్యలు



శ్రీ సత్యసాయి,డిసెంబర్9:ఐక్య క్రిస్మస్ వేడుకల్లో హిందూ దేవుళ్లపై పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దేవుడి దర్శనం చేసుకునే వాళ్లు తాము మాత్రమే బాగుండాలని కోరుకుంటారని..

ఏసు ప్రభువును కొలిచేవారు సమాజం బాగుండాలని కోరుకుంటారని అన్నారు. సంఘం బాగుండాలని కోరుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఏసుప్రభువు కృప కోసం జరిగే కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ నారా యణ పేర్కొన్నారు. హిందూదేవుళ్ల పట్ల ఎమ్మెల్యే శంకర్ నారా యణ చేసిన వ్యాఖ్యలుపై సర్వత్రా విమర్శలు వెల్లువె త్తుతున్నాయి.

## తుఫాను బాధిత రైతులను గాలికొదిలేశారు

- : కేశినేని నాని



విజయవాడ,డిసెంబర్9 లాకుతలం చేసిందని టీడీపీ ఎంపీ కేశినేని నాని అన్నారు. అన్ని పంటలతో పాటు పూత మీద మామిడి కూడా దెబ్బ తిన్నదన్నారు. కొన్ని లక్షల ఎకరాల్లో పంట దెబ్బ తిని వరి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎకరానికి 40 నుంచి 50 వేల ఎకరాలు నష్టపోయారన్నారు. రైతులను ఆదుకోవడంలో జగన్ సర్కార్ పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. హుద్ హుద్ తుఫాన్ సమయంలో చంద్రబాబు అక్కడే ఉండి ప్రజలకు ధైర్యం ఇచ్చారని కేశినేని నాని గుర్తు చేశారు. చాలా నిర్లక్ష్యంగా రైతులను గాలికొదిలేసిందన్నారు. ఇటువంటి ప్రభుత్వం ఉండడానికి వీల్లేదన్నారు. కేంద్రంలో ఆదుకోమని టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో డిమాండ్ చేశారన్నారు. ముందుగా 5 వేల కోట్లు విడుదల చేయాలని టీడీపీ ఎంపీలు కోరారని కేశినేని నాని తెలిపారు. కేంద్ర మంత్రిని రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరామన్నారు. రైతులను చంద్రబాబు ఆదుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా తమ ప్రయత్నాలు తాము చేసి రైతులను ఆదుకుంటామన్నారు. విజయవాడ శివారులో తాగు నీటి సమస్య ఉందన్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలో ప్రతి గ్రామానికి నీటి ట్యాంకర్ల పంపిణీ చేశామన్నారు. ఇప్పటిదాకా 120 న్యూటి ట్యాంకర్ల ఇచ్చామని.. ఇంకా నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ఇస్తామన్నారు. 13 కోట్లు తాగు నీటి సమస్య పరిష్కారానికి ఖర్చు చేస్తున్నామన్నారు. ఏ ఎంపీ చేయనటువంటి కార్యక్రమం చేయడం తన అదృష్టమని.. చంద్రబాబు, ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామని కేశినేని నాని తెలిపారు.

## వైసిపి అసమర్థతను టిడిపికి అంటగడతారా


- అచ్చెన్నాయుడు



అమరావతి,డిసెంబర్9:జగన్ రెడ్డి పత్రిక సాక్షివన్నీ అబద్ధపు, తప్పుడు రాతలే అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మం డి పడ్డారు. శనివారం మీడి యాతో మాట్లా డుతూ.. వైసీపీ ప్రభుత్వ అసమ ర్థతను టీడీపీక అంటగడతారా అని ప్రశ్నించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడానికి టీడీపీ ప్రభుత్వమే కారణమనడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టుల నిర్వహణను జగన్ రెడ్డి గాలికొదిలేశారని విమర్శించారు. జగన్ రెడ్డి సోమరితనంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఊడి నీరు వృథాగాపోతందోన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా తమపై నిందలా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎంసీ - క్యూసెక్కుకి తేడా తెలియని వారికి నీటిపారుదల శాఖ కట్టబెట్టారన్నారు. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల దగ్గర ఆందోళనలు చేపడతామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## బిఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్


### - ఏకగ్రీవంగా ఎన్నకున్న ఎమ్మెల్యేలు



హైదరాబాద్,డిసెంబర్9 బీఆర్ఎస్ ఎల్పీ నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికయ్యారు. శనివారం బీఆర్ఎస్ పీపీ నేత కేశవరావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ పేరును మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించగా.. మాజీ మంత్రులు కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమోదించారు. శాసనసభాపక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. కాగా... ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ , పద్మారావు హాజరుకాలేదు. తుంటి ఎముక విరిగి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట కేటీఆర్ ఉండగా.. పద్మారావు దైవ దర్శనం నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరారు.

## ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

### - రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్



హైదరాబాద్,డిసెంబర్9 తెలంగాణ అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఉదయం రాజ్‌భవన్‌లో అక్బురుద్దీన్‌తో గవర్నర్ తమిళసై సౌందర రాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యాయి. కొత్త ఎమ్మెల్యేలతో ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ సారి అసెంబ్లీకి కొత్తగా 51 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికైన ప్రతీ ఎమ్మెల్యే గెలిచిన పత్రం రెండు కాపీల జిరాక్స్, రెండు ఫోటోలు తేవాలని అసెంబ్లీ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేశారు. అక్బరుద్దీన్ ఓవైసీ ప్రోటెం స్పీకర్‌గా ఎన్నిక వల్ల బీజేపీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించింది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తరువాత స్పీకర్ ఎన్నిక నోటిఫకేషన్ వెలువడనుంది.

# మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ప్రారంభించిన గ్రామ సర్పంచ్, లావణ్య శ్రీనివాస్, ఎంపిటిసి పద్మ వెంకటేశం,



డిసెంబర్ 09జనవాహిని న్యూస్) ( బంట్వారం)
బంట్వారం మండలం కేంద్రంలోని, శనివారం రోజు బస్ స్టేషన్ ఆవరణలో, మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించిన, గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, మరియు, ఎంపీటీసీ పద్మ వెంకటేశం,
తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు,
తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ,ఉంటుందని సర్పంచ్ లావణ్య అన్నది , శనివారం నుంచి తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుకానుంది. ఇవాళ మార్గదర్శకాలను విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది. అయితే తెలంగాణలో ఎలాంటి కండిషన్స్ ఉంటాయి.. ఏ, ఏ, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుంది అనే చర్చ మొదలైంది. కర్ణాటకలో అమలవుతున్న విధంగానే.. ఇక్కడా అమలు చేస్తారా అనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే అధికారులు కర్ణాటకలో అమలు తీరు పరిశీలనకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా వాళు మాట్లాడుతూ గడ్డం ప్రసాద్ కుమార్ గారి నాయకత్వం, వర్ధిల్లాలి, టైగర్ రేవంతన్న నాయకత్వం వర్ధిల్లాలి, నినాదాలు అంటూ వాళ్లు బస్సును ప్రారంభించారు, తెలంగాణలో, ఆర్ టి టి చార్జింగ్ పెంచడం చూసాం గతంలో, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం, మహిళలకు ఉచిత, బస్సు సౌకర్యం, కల్పించిందంటే ఎంతో సంతోషమని, వాళ్ల అన్నారు, గత ప్రభుత్వం, అక్రమ దందాలకు ముందుంటుండే, ప్రజలకు వస్తున్న పథకాలాన్ని.,దోచుకుని తిన్నేకే, ముందుంటుంది, కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదు, ప్రజలకు, 24 గంటలు అందుబాటులోనే ఉంటుందని వాళ్ళు, మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వచ్చింది, ప్రజలకు అన్ని అవసరాలు తిడతాయని, అన్నారు, మండల కేంద్రంలో, మూసివేసిన బిసి హాస్టల్ నువ్వు కూడా, పున ప్రారంభిస్తామని, ఆయన అన్నారు , గత ఎనిమిది సంవత్సరాల స్టార్ట్ అయిన ఆదర్శ పాఠశాలకు, హాస్టల్ లేకపోవడం, సిగ్గుచేటు అని, వాళ్ల అన్నారు, ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు త్వరలో హాస్టల్లో కూడా, ప్రారంభిస్తుంది,. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొగులయ్య, కార్యకర్తలు మహిళలు ఉన్నారు,

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలను, ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొగులయ్య..




(డిసెంబర్ 09జనవాహిని న్యూస్) ( బంట్వారం)
సోనియాగాంధీ ,జన్మదిన వేడుకలను బంట్వారం మండల కేంద్రంలో శనివారం రోజు బస్ స్టేషన్ ఆవరణలో . కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ముందు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొగులయ్య , హాజరయ్యారు, కేక్ కట్ చేయడం జరిగింది, అనంతరం వాళ్లు మాట్లాడుతూ.6 గ్యారంటీ హామీల్లో రెండింటిని సోనియా పుట్టిన రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగం కష్టంతోనే అధికారంలోకి వచ్చామని, వారి ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీకి వెళ్తున్నామని చెప్పారు...సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు ప్రధాని పలుగురు రాజకీయ నాయకులు , శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె నిండు నూరేళ్ల, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు, ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొగులయ్య మాట్లాడుతూ.సమీపంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన గాంధీ, రోమన్ క్యాథలిక్ కుటుంబంలో పెరిగారు . స్థానిక పాఠశాలల్లో తన ప్రాథమిక విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆమె భాషా తరగతుల కోసం ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్‌కి వెళ్లింది , అక్కడ ఆమె రాజీవ్ గాంధీని కలిశారు , తరువాత 1968లో అతనిని వివాహం చేసుకున్నారు. తర్వాత ఆమె భారతదేశానికి వెళ్లి తన అత్తగారితో కలిసి జీవించడం ప్రారంభించింది. - భారత ప్రధాని , ఇందిరా గాంధీ , తరువాతి న్యూఢిల్లీ నివాసంలో. అయితే సోనియా గాంధీ తన భర్త ప్రధానిగా ఉన్న సంవత్సరాల్లో కూడా ప్రజా రంగానికి దూరంగా ఉన్నారు .
తన భర్త హత్య తర్వాత, గాంధీని కాంగ్రెస్ నాయకులు పార్టీని నడిపించమని ఆహ్వానించారు, కానీ ఆమె నిరాకరించింది. పార్టీ నుండి చాలా అభ్యర్థన తర్వాత 1997లో రాజకీయాల్లో చేరేందుకు ఆమె అంగీకరించిందిబీ మరుసటి సంవత్సరం, ఆమె పార్టీ అధ్యక్షురాలిగా నామినేట్ చేయబడింది మరియు జితేంద్ర ప్రసాద స్థానంలో ఎన్నికైంది . ఆమె నాయకత్వంలో, కాంగ్రెస్ ఇతర మధ్య-వామపక్ష రాజకీయ పార్టీలతో కలిసి 2004 ఎన్నికల తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది . 2009 లో మళ్లీ అధికారంలోకి వచ్చిన యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ యూ ,ప్లీజ్ ,ఏ , ను రూపొందించడంలో గాంధీ కీలక పాత్ర పోషించారు . 2004 విజయం తర్వాత గాంధీ ప్రీమియర్‌షిప్‌ను తిరస్కరించారుబీ ఆమె బదులుగా పాలక కూటమి మరియు జాతీయ సలహా మండలికి నాయకత్వం వహించింది .తన కెరీర్‌లో, జాతీయతకు సంబంధించిన విమర్శలను ఎదుర్కొన్నందున , సమాచార హక్కు , ఆహార భద్రతా బిల్లు మరియు ఎంజెరేగా వంటి హక్కుల ఆధారిత అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ఏర్పాటు మరియు తదుపరి అమలు కోసం గాంధీ సలహా మండలికి అధ్యక్షత వహించారు. హెరాల్డ్ కేసు . ఆమె విదేశీ జన్మ కూడా చాలా చర్చ మరియు వివాదానికి సంబంధించిన అంశం. ఆరోగ్య సమస్యల కారణంగా యూ ,ప్లీజ్ ,ఏ ,ప్రభుత్వ రెండవ పదవీకాలం చివరి సగంలో గాంధీ రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం ప్రారంభమైంది . ఆమె డిసెంబరు 2017లో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైదొలిగారు, కానీ ఆగస్టు 2019లో పార్టీకి నాయకత్వం వహించడానికి తిరిగి వచ్చారు. ఆమె భారత ప్రభుత్వంలో ఏ ప్రభుత్వ పదవిని నిర్వహించనప్పటికీ , గాంధీ దేశంలోని అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకులలో ఒకరిగా విస్తృతంగా వర్ణించబడ్డారు. , మరియు ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన మహిళలలో తరచుగా జాబితా చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్ఎల్ మండలాధ్యక్షుడు నర్సింలు , కురుమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరు ఉన్నారు,

# మహాలక్ష్మి- చేయూత ప్రారంభం...

- ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉండే విధంగా చూడాలి
-వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9 (జనవాహిని న్యూస్) : ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు.శనివారం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) , చేయూత (రాజీవ్ ఆరోగ్యశ్రీ ) రెండు పథకాలను జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య, రవాణా శాఖ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి (ఉచిత టికెట్) పథకాల గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ స్థానిక మహిళలు, విద్యార్థినిలు, ట్రాన్స్ జెండర్లకు వయసుతో సంబంధం లేకుండా రాష్ట్ర పరిధిలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేసేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, పట్టణ ప్రాంతాల్లో ఆర్డినరీ మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీసుల్లో కూడా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. మహిళలకు పెద్దపీట వేసి మహిళా సాధికారతకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.పేదలందరికీ ఉచిత కార్పోరేట్ వైద్యం అందించేందుకు చేయుత పథకం ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల సంవత్సరానికి వైద్య ఆరోగ్య సహాయం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య తెలంగాణ దిశగా అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రిలో తక్షణమే అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయుట పథకాన్ని అమలు చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేమున్నాము అనే భరోసా ద్వారా ఆరోగ్యశ్రీ కింద 1672 రోగాలకు వైద్య సహాయం అందజేస్తున్న దృష్ట్యా, ప్రజల్లో ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆస్తులను అమ్ముకోకుండా బాధ్యత తీసుకోవలసిన అవసరం మన అందరిపై ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, సిడిఆర్ఎంఓ సుధాకర్ షిండే, జిసిహెచ్ సూపరింటెండెంట్ రామచంద్రయ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇన్చార్జి వీరేశం, ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రాజు, డిపో మేనేజర్ బాక్సి నాయక్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ , మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి, మహిళా సంఘం నాయకురాలు రత్నమ్మ లతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అధికారులు, పాత్రికేయులు, ప్రయాణికులతో పాటు జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ లు వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్తగడి వరకు బస్సులో ప్రయాణం చేశారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోన్నం రవాణా శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటలు దాటకముందే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఇచ్చిన హామీ నెరవేర్చుకున్న పొన్నం ప్రభాకర్



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాలబాబు )హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోన్నం రవాణా శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటలు దాటకముందే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఇచ్చిన హామీ నెరవేర్చుకున్న పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ
పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ప్రాంత మహిళా సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చుకోవడం చాలా సంతోషకరం మహిళలు ఎంతో సంతోషంతో బస్సు ప్రయాణాలు చేయడం జరుగుతుంది తల్లి సోనియా గాంధీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని తెలంగాణ ప్రజలు మహిళా సోదరీమణులు మాట్లాడడం జరిగినది

# 'పోషక విలువలు- వాటి ఆవశ్యకత" గురించి అవగాహన పోటీ..!



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 9. జనవాహిని న్యూస్.నంద్యాల పట్టణములోని బాలాజి కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల యందు పోషక విలువలు వాటి ఆవశ్యకత గురించి విద్యార్థుల తల్లి తండ్రులకు ఆహారం పోషక విలువల గురించి పోటీలను నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహణాధికారులుగా పాఠశాల కరెస్పాండెంట్ సుధాకర్ గారు మరియు ముఖ్య అతిథులు కృష్ణ చైతన్య మరియు దివ్య కృష్ణ న్యూట్రిషనిస్టు విద్యార్థులు మాతృమూర్తులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలను రుచి చూశారు. వాటి తయారి విధానాలు,
వాటిలోని పోషక విలువలు, న్యూట్రియంట్స్, విటమిన్స్ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి సుధాకర్ గారి చేతుల మీదుగా కానుకలు బహుకరించారు. తదుపరి మాతృమూర్తులు పోషక ఆహార విలువలు వాటి వలన పిల్లల మానసిక,
శారీరక ఎదుగుదల పరిపూర్ణంగా ఉంటుందని వివరించారు. ముఖ్య అతిథులు పోషక ఆహారాలను గురించి మరిన్ని సలహాలు, సూచనలతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది



## ఈ నెల 11వ తేదీన హుస్నాబాద్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ రాక



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్‌ఆర్ చిట్యాలబాబు ) హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర రవాణా, బీసీ శాఖా మాత్యులుగా నియమితులైన పొన్నం ప్రభాకర్ ఈ నెల 11 వ తేదీన తొలిసారిగా హుస్నాబాద్ కి రానున్నారు. హైదరాబాదులో ఉదయం 7 గం.లకు బయలుదేరి, తుర్కపల్లి, గజ్వేల్, ప్రజ్ఞాపూర్, సిద్దిపేట మీదుగా మధ్యాహ్నం 2 గం.లకు బస్వాపూర్ కు చేరుకుంటారు. అక్కడి నుండి హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఘన స్వాగతం పలుకుతారు. హుస్నాబాద్ టౌన్ శివారు నుండి ఊరేగింపుగా బయలుదేరి 4 గం.ల వరకు అంబేద్కర్ చౌరస్తా కు చేరుకుంటారు. అక్కడ హుస్నాబాద్ ప్రజలను ఉద్దేశించి పొన్నం ప్రసంగిస్తారు. ఆ తర్వాత హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లకు చేరుకొని పొన్నం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# చిగురుమామిడిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

### – ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు..
### – పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు కార్యకర్తలు నాయకులులి

(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాలబాబు ) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు చిగురుమండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాల తర్వాత ఆమె జన్మదిన సందర్భంగా తెలంగాణలో ఉండిపోయేటువంటి దొరల గడిల పాలనాకు చరమగీతంపాడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు అయినటువంటి మహాలక్ష్మి పథకం,ఆరోగ్యశ్రీ కింద 10లక్షల వరకు పథకలను సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా అమలు చేస్తున్నట్టుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గీకురు రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల రవీందర్,అధికార ప్రతినిది దాసరి ప్రవీణ్,బీసీ సెల్ అధ్యక్షులు పొన్నం సంపత్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతల మహిపాల్ రెడ్డి,మై_నార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్,ఎస్సీ సెల్ అధ్యక్షులు అందే పరశురాము లు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు స్వప్నశ్రీని వాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి భారతి దేవి,మాజీ ఎంపిటిసి బుర్ర శివ లీల,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల రమేష్, పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్,చింతపుల నరేందర్ పటేల్,నరాల రాజయ్య,కానవేణి శివ కుమార్ పటేల్,ఏంర్రా అనిల్, ఎనగందుల లక్ష్మణ్,మాచమళ్ళ రమణయ్య,ఎండీ కూతుభోద్దీన్,వటకల సంపత్ రెడ్డి,పీచు మల్లారెడ్డి,ఎస్సీ సెల్ మండల నాయకులు కాత తిరుపతి,న్యాయవాదులు బోయిని సురేష్ స్వేచ్ఛ,సీనియర్ నాయకులు కూతురు మల్లారెడ్డి,ఠాగూర్ నరేందర్ సింగ్,బొమ్మగోని పరశురాం,గుజ్జుల తిరుమల్ రెడ్డి,కోనేటి రాములు,గట్టు శ్రీనివాస్,కాక తిరుపతి,కవంపల్లి



సంజీవ్,బోయినీ సురేష్,మిడివెల్లి వెంకటయ్య పటేల్,చాడ మహిపాల్ రెడ్డి,కానవేణి శ్రీనివాస్ పటేల్,యువజన కార్యకర్తలు శివకుమార్,రఘు బాబు,వరికోలు సంతోశ్,భగవాన్ ప్రసాద్,బోయిని వంశీ,మొహమ్మద్ షారుక్,ఆకుల మల్లికార్జున పటేల్,పైడిపల్లి అంజయ్య,ఎనగందుల శివకుమార్, బోయిని శ్రీనివాస్, కయ్యం సురేష్ పటేల్, గంది రాజయ్య,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 9. జనవాహిని న్యూస్.నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డు నందువార్డు ఇంచార్జ్ అనిల్ అమృతరాజ్ రాష్ట్ర దృశ్యకత డైరెక్టర్ సునీత అమృతరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 191 వారోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని ప్రతిగడప తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా వైఎస్ఆర్ ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ప్రజలకు సచివాలయాలు ఏర్పాటు చేయడంతో వారి సమస్యలను అక్కడే పరిష్కరించుకునే విధంగా ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన నడుస్తుందని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి సంక్షేమ పథకం ప్రజల గడప వద్దకే తీసుకొచ్చిన ఘనత మన రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. తెలుగుదేశం నాయకులు సంక్షేమ పథకాలపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని వచ్చే 2024 ఎలక్షన్లో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు కౌన్సిలర్స్ కృష్ణమోహన్, శాదిక్ భాష, పార్థుడు, రహంతుల్లా, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ ,అంజి, రామచంద్రుడు, మా భాష, అప్పన్న, వార్డ్ వైసిపి నాయకులు బత్తుల శేషగిరి, రాజారాం, సుబ్బరాయుడు, శేషక్క, సూరి ,భాస్కర్ ,చెరుకు మహేష్ ,కాశీ, రవి, దేవి, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రారంభమైన జిల్లాస్థాయి చదరంగం పోటీలు

### సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ.




**జిల్లాస్థాయి చదరంగం పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రవి కృష్ణ**




**జిల్లాస్థాయి చదరంగం పోటీలు ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ.**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 9. జనవాహిని న్యూస్.ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శనివారం స్థానిక హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బయ్య, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ విద్యా శ్రీ, రాష్ట్ర చెస్ సంఘం జాయింట్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువులలో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నిరంతర సాధన ద్వారా క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఈ జిల్లాస్థాయి పోటీలలో చూపిన ప్రతిభ ఆధారంగా విజయవాడ, తిరుపతి లలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్లు ఎంపిక చేయడం జరుగుతుంది అని నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. పోటీలలో దాదాపు 150 మంది చదరంగం క్రీడాకారులు జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న 11 మంది అరెస్ట్.

బండి ఆత్మకూర్. డిసెంబర్ 9. జనవాహిని న్యూస్. బండి ఆత్మకూరు మండలంలోని జీసి పాలెం గ్రామ సమీపంలోని మొండి కట్ట చెరువు

వద్ద గల ఫారెస్ట్ నందు పేక ముక్కలతో అందర్ బాహర్ ఆడుతున్నట్లు సమాచారం మేరకు, బండి ఆత్మకూరు ఎస్సై గారు తన సిబ్బంది తో కలిసి తనిఖీలు నిర్వహించి పేకాట ఆడుతున్న 15 మంది వ్యక్తులలో 11 మంది అని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1,55,660/- నగదు మరియు పది మోటార్ సైకిల్ లు, ఏడు సెల్ ఫోన్స్ లను పంచనామా ద్వారా స్వాధీనం చేసుకోని వారి పైన కేసు నమోదు



# హామీ ఇచ్చాం అమలు చేశాం !

### మంత్రి పొన్నం ప్రభాకర్

(సిద్దిపేట జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాలబాబు ) మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ' మరియు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా బీపీఎల్ కుటుంబాలకు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మరియు ఇతర మంత్రులు కలిసి ప్రారంభించారు.తేది :09.12.2023మహిళలపై లైంగిక వేధింపుల నిషేధం సంస్కరణ చట్టం అనే అంశంపై అవగాహన సదస్సు

పెద్దపల్లి :రామగిరిబీ (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) ......పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం అనే అంశం పై ఒక అవగాహన సదస్సును జీ ఎం కార్యాలయము నందు శని వారము నిర్వహించడం జరిగినది. ఇట్టి అవగాహన సదస్సులో అర్జీ -3 %ఁ% ఏ పి ఏ లోని అన్ని గనుల, డిపార్ట్మెంట్ లలో పనిచేయు మహిళా ఉద్యోగులు, మహిళా ఉన్నతాధికారులతో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఆర్జీ -3 జీ ఎం శ్రీ ఎన్.సుధాకర రావు ఏ పీ ఏ జీ ఎం శ్రీ కె.వెంకటేశ్వర్లు గార్లు హాజరైనారు.ఈ సందర్భంగా జీ ఎం లు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారతదేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం అని తెలిపారు. ఈ చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా జారీచేసిన మార్గదర్శకాలను ఈ శాసనం పాటిస్తుంది. చట్టాల ద్వారా కార్యాలయంలో మహిళల లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించి లైంగిక వేధింపులను నివారించడం, ఫిర్యాదులకు న్యాయం చేసి వారి బాధ పోగొట్టడం ఇందులో భాగం అని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమానత లను ఉల్లంఘిస్తుంది. కార్యాలయాలలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేసిన ఎడల తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అర్జీ 1 లా ఆఫీసర్ శ్రీమతి అఫ్రిన్ సుల్తానా మహిళ ఉద్యోగులకు లైంగిక వేధింపు చట్టం పై అవగాహన



కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వో టు జీ ఎం జీ. రఘుపతి,గౌరవ కమిటీ సభ్యులు పర్సనల్ మేనేజర్/నోడల్ అధికారి ఎం. రవీందర్ రెడ్డి, ఐ టి డిప్యూటీ మేనేజర్ presiding officer ఆర్.రాజేశ్వరి, మెంబర్స్ కంది రమ్య,ఆర్. శ్వేత, డీ వై పీ ఎం లు వి. సునీల్ ప్రసాద్,హరీష్, సీనియర్ పర్సనల్ అధికారులు పీ. రాజేషం, మతీన్ హుస్సేన్,రవిచంద్ర లతో పాటు అన్ని గనుల, డిపార్ట్మెంట్ ల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అధికార ప్రతినిధి,
ఆర్. జీ -3 & ఏ పీ ఏ

# ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీని నెరవేరుస్తున్నాం

- మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు రూ 10 లక్షలతో మెరుగైన వైద్యం
- ఆరు గ్యారంటీ పథకాలు దశలవారీగా అమలు చేస్తాం
- డిపో మేనేజర్ సమతరెడ్డి తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ఎమ్మెల్యే
- రానున్న 100 రోజుల్లోనే అన్ని పథకాలు అమలు చేస్తాం
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి




తాండూర్ డిసెంబర్ 9 జనవాహిని న్యూస్ :- ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళాలందరికి ఉచిత బస్సు ప్రయాణంను శనివారం రోజు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మీ పథకంతో మహిళలకు ఎంతో ఉప యోగ పడుతుందని చెప్పారు. తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సమతారెడ్డి ఆధ్వర్యంలో బస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం ఉచిత ప్రయాణం కోసం జీరో టికెట్ విధాన కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయతలపెట్టిన మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళాలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని నేటి నుంచి రాష్ట్రంలో ఎప్పటినుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళాలతో పాటు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు కొద్ది దూరం



మహిళలతో ప్రయాణించారు. మిగత పథకాలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారీగా అమలు చేస్తుందని చెప్పారు . ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ప్రయాణం పథకాన్ని మహిళలందరూ కూడ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ఎంపీపీలు అనితా గౌడ్ , కరుణ, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సునితా, కౌన్సిలర్లు నీరజా రెడ్డి,రత్నమాల,మమతా,అబ్దుల్ రజాక్, ప్రభాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత, జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సాయిపూర్ బాల్ రెడ్డి, అజయ్ ప్రసాద్,లక్ష్మారెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ లింగదలి



రవికుమార్, పట్లోళ్ళ నర్సిములు,మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి సంతోష్ కుమార్, టీజేఎస్ ఇంచార్జ్ సోమశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# దక్కన్ ఫీఠ భూమికి దక్కిన సముచిత స్థానం

- వికారాబాద్ జిల్లా ముద్దు బిడ్డలకు పెద్ద పీటలు
- ఒకరు సీఎం - మరొకరు సభాపతి
- అభివృద్ధికి అగ్రస్థానం కోరుకుంటున్న ప్రజానీకం
- నమ్మకాలను వమ్ముచేయనీయం
- చెన్నారెడ్డి కట్టాడు కోట్ పల్లి చెరువు - గడ్డం ప్రసాద్ తెచ్చిన శాటి లైట్ సిటీ
- మాజీ కౌన్సలర్ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9 (జనవాహిని న్యూస్):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 56 సంవత్సరాల క్రితం మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో దక్కన్ ఫీఠ భూమిగా పిలిచే వికారాబాద్ జిల్లా ప్రాంతం లో జరిగిన శాశ్వతమైన అభివృద్ధి తప్పితే ఆ తరువాత వివక్షకు గురైన ఈ ప్రాంతనకి చెందిన నాయకులు ఎవ్వరు పట్టించు కోలేదని మాజీ కౌన్సలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ విలేకరులతో మాట్లాడుతూ... 1968 లో వికారాబాద్ ప్రాంతంలో కోట్ పల్లి, శివ్వారెడ్డి పేట్, జంటూ పల్లి చెరువులు కట్టారని చెన్న రెడ్డి 1989లో ముఖ్య మంత్రి అయ్యాక రోడ్డు వసతి, మాజీ ఎంపీ స్వర్గీయ జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రి , గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో వికారాబాద్ పట్టణం ను శాటి లైట్ సిటీగా గుర్తించి వెయ్యి కోట్లు మంజూరి వచ్చినట్లు,పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ , చేవెళ్ల ప్రాణ హిత ప్రాజెక్ట్, వికారాబాద్ కు మంజీరా పైప్ లైన్ ద్వారా మంచి నీరు అందించారాని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రము ఏర్పడ్డాక నియంతల పాలనలో నష్టం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాని నిజమైన స్వేచ్ఛ డిసెంబర్ 3 న వచ్చిందని, గడీల ను కూల్చి ప్రజా పరిపాలన కు థెరతీచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన జిల్లా వాసికావడం, అసెంబ్లీ నీ నడిపే సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను వరించడం మన ప్రాంత ప్రజలకు దక్కిన గొప్ప గౌరవమని, వికారాబాద్ జిల్లా తో పాటు పశ్చిమ తెలంగాకు మహర్ధష గా ప్రజలు, రాజకీయ విశ్లేషకు, సీనియర్ నాయకులు భావిస్తున్నారని తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రి గా కొనసాగిన 2009 - 11 మధ్యలో 79 పాత చెరువులు, కుంటల నుండి పూడిక తీయడానికి 8.75 కోట్లు కాగా జైకా (%ఝఱఎఝ%) ద్వారా 286 కోట్లు సంవత్సరం పాటు ఢిల్లీకి - హైదరాబాద్ కు తిరిగి టి. జీ. వెంకటేష్ వద్దకు తన ద్వారనే ప్రతి పాదనలు పంపి మంజూరి చేయించారాని మాణిక్ రెడ్డి తెలిపారు. మోరంగపల్లి - కోట్ పల్లి మీదుగా తాండూర్ రోడ్డుకు సీ. ఆర్. ఎఫ్ నిధులు 42 కోట్లు తెచ్చారన్నారు. దురదృష్టవషాత్తు అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ఓడిపోవడం వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించక పోవడం తో మాజీ మంత్రి హరీష్ రావ్ ను ప్రసాద్ కుమార్ తన హొదాను పక్కన పెట్టి ఓడించిన ప్రజలకోసం ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించి తన తో కలిసి వచ్చి నిధులను వినియోగించు కోవాలని కోరిన పట్టించుకోలేదని, పనులు ప్రారంభించక పోవడంతో ఆర్థిక సంవత్సరం ముగియడం కారణంగా నిధులు ల్యాప్స్ కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రము అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తూనే, అన్ని రంగాల్లో వెనుక బాటుకు, వివక్షకు గురైనా దక్కన్ పీఠభూమి కొడంగల్ మట్టిలో పుట్టిన ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా పరిధిలో నీ తాండూర్ ఎల్మెకన్య లో పుట్టి వికారాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గతంలోనే ఈ ప్రాంత చెరువు కోట్ పల్లి ఆయకట్టు క్రింద 9200 ఎకరాలకు సాగు నీరు, కొత్తగడి నుండి కామారెడ్డి గూడ కు లింకు రోడ్డు (పానది)కి 87 లక్షలు కేటాయించి రైతుల పొలాలకు వెళ్లేందుకు మేలు జరిగిందని, పట్టుదల, ఆత్మభిమానం, సమయస్ఫూర్తి, నిరహంకారి, ఓపెన్ హార్ట్, కుదురుతే సహాయము చేయడం - నచ్చకపోతే దూరంగా ఉండటం సామజిక స్వార్థం తప్పా వ్యక్తి గతంగా ఆశ పడని వ్యక్తిత్వం ఆయన బలమణి అదే ఆయనను ప్రజా నాయకుడిగా నిలబెట్టిందని అన్నారు. వికారాబాద్ జిల్లాను రాష్ట్రము లోనే అన్ని మౌలిక సదుపాయలు, ఉపాధి అవకాశాలు, ప్రత్యేకంగా రైతులకు ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు కృచేయని, అప్పా రింగ్ రోడ్డు నుండి మన్నెగూడ, వికారాబాద్ వయా తాండూర్ మీదుగా గుల్బర్గా మధ్యన నాల్గు లైన్ల డివైడర్ తో రోడ్డు, వికారాబాద్ పట్టణం కు రింగ్గు రోడ్డు నిర్మించాలని, ఎం ఎం టి ఎస్ రైలును తాండూర్ వరకు పొడిగించాలని, జిల్లా పరిధిలోని అన్ని బస్సు డిపోలకు కొత్త సర్వీసులు కేటాయించడం, నాల్గు నియోజకవర్గాల ఆసుపత్రుల్లో పూర్తి స్థాయి ప్రభుత్వ వైద్యులను నియమించాలని, విద్యార్థులు ప్రభుత్వం పాఠశాలలో, కళాశాలలో బోధన సిబ్బంది లేకా ప్రయివేట్ లో పీసులు కట్టలేక చదువులకు దూరమౌతున్నారని కీలక పదవుల్లో ఉన్న నాయకులు తమ ప్రాంత ప్రజల సమస్యలు తీరుస్తారని ఆశభావం వ్యక్తం చేశారు.

# చిగురుమామిడి మండల కేంద్రంలో అత్యంత ఘనంగా సోనియా గాంధీ

## జన్మదిన వేడుకలు

(కరీంనగర్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల బాబు ) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి 77వ పుట్టినరోజును పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కలను సాకారం చేసిన దేవత సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలు అంటే తెలంగాణలో ప్రతి ఒక్కరి జన్మదిన లాగా ఈరోజు జరుపుకుంటున్నారని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సోనియా గాంధీ గారిని కొనియాడారు హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ అన్న మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం సంతోషమని మొట్టమొదటి హుస్నాబాద్ నియోజకవర్గానికి మంత్రిగా ప్రాతినిధ్యం వహించడం మనందరి గర్వకారణమని ఇకపై పొన్నం ప్రభాకర్ అన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా ముందుకు సాగాలని అన్నారు,ఈ జెడ్పిటిసి మీకు రవీందర్ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అన్న నినాదంతో ఎన్నికల్లో ముందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అన్నగారు ఏ విధంగా అయితే ప్రజలు తెలంగాణ టిఆర్ఎస్ పార్టీతో విసిగి వేసారి పోయి ఉన్న ప్రజలకు పక్షాన నిలబడి వారి విముక్తి కోసం పోరాడినటువంటి రేవంత్ రెడ్డి అహర్నిశలు పోరాడి దోపిడీ అన్యాయాల పట్ల తెలంగాణ ప్రజలకు ఎప్పటికప్పుడు అధికార బీఆర్ఎస్ పార్టీని ఎండబెట్టడంలో విజయం సాధించారని ఇక ఉన్నది ప్రజా పరిపాలన మాత్రమే అని ఈ కాంగ్రెస్ ప్రజా పరిపాలనలో వర్గాలకు సమానంగా న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి 6 గ్యారెంటీలు సామాన్య ప్రజానీకానికి ఒక వరమని అన్నారు , కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని మరియు 10 లక్షల జీవిత



బీమాను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా రెండు గ్యారంటీలను ఈరోజు ప్రారంభించినారు అన్నారు,

, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత మాట్లాడుతూ ఆనాడు యూపీఎస్ చైర్ పర్సన్ ఉన్నటువంటి సోనియాగాంధీ గారి సహకారంతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు గుర్తించిన తల్లి సోనియా గాంధీ గారు ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని తెలంగాణ వచ్చిన తొమ్మిది సంవత్సరాలు దోపిడీకి దొరల గడియలకు బందీగా ఉన్న తెలంగాణను తెలంగాణ ప్రజలు గాడిలను బద్దలు కొడుతూ తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అత్యంత మెజారిటీ ఇచ్చి సోనియాగాంధీకి గిఫ్టుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సబ్బండ వర్గాలు కీలక పాత్ర పోషించారు అన్నారు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బడుగు బలహీన వర్గాలకు అందించినటువంటి ఘనత శ్రీమతి సోనియా గాంధీ గారిది అని కొనియాడారు

డిసిసి జిల్లా కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి అన్నమాట తప్పకుండా నాటి ఇంద్ర గాంధీ నుండి నేటి సోనియా గాంధీ వరకు ప్రజల కోసమే నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన అన్నారు ,

ఈ కార్యక్రమంలో డిసిసి కరీంనగర్ జిల్లా నాయకులు ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పొన్నం సంపత్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతాల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అందె పరశురాములు, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు స్వప్న శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి భారతీదేవి ,మాజీ బుర్ర శివ లీల, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రెడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి జిల్లాల రమేష్, పలు గ్రామ శాఖల అధ్యక్షులు పూదరి వేణు గౌడ్, చింత పూల నరేందర్ పటేల్, నరాల రాజయ్య, కూలవేణి శివకుమార్,, ఎనగందుల లక్ష్మణ్, ఎంద్రా అనిల్, మాచమల్ల రమణయ్య, ఎండి ఉత్పద్దీన్ ,వాటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఖాతా తిరుపతి, న్యాయవాదులు బోయిని సురేష్, స్వేచ్ఛ ,సీనియర్ నాయకులు కూతురు మల్లారెడ్డి, ఠాగూర్ నరేందర్ సింగ్, బొమ్మగాని పరశురాములు ,గుజ్జుల తిరుమల్, రెడ్డి కోనేటి రాములు ,గట్టు శ్రీనివాస్, కాక తిరుపతి , కవ్వంపల్లి సంజీవ్, బోయిన నరేష్, మామిడిపల్లి వెంకటయ్య, చాడ మైపాల్ రెడ్డి, పూనవేని శ్రీనివాస్, యువజన కార్యకర్తలు శివకుమార్ ,రఘు బాబు వర్కోలు సంతోష్ భగవాన్ ప్రసాద్ ,బోయిన్ వంశీ, మహమ్మద్ షారుక్, ఆకుల మల్లికార్జున్ పటేల్, పైడిపల్లి అంజయ్య, ఎనగందుల శివకుమార్, భోగి శ్రీనివాస్ ,కయ్యం సురేష్ పటేల్, కంది రాజయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మూడు నెలల్లో వైసిపి ఇంటికి పోవడం తథ్యం

-టిడిపి అధికారం చేపట్టడం ఖాయ%శీ

-టిడిపి ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి

-ఓట్లు చేర్పుల విషయంలో వైసిపి కుట్రకు తావు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..



మార్కాపురం ప్రజా ఓటుతో కాకుండా మోసపూరిత కుట్రతో గెలవాలని వైసిపి ప్రయత్నం చేస్తుందని మార్కాపురం టిడిపి ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి ఆరోపించారు. శనివారం మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు ప్రజా ఓటుతో కాకుండా మోసపూరితమైన ఓటుతో గెలవాలి అని లక్ష్యంతో ప్రయత్నిస్తు న్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గాలలో ఫారం -7 ద్వారా వేలకు, వేలు ఓట్లు తొలగించి గెలవాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందే తప్ప ఓటుతో కాదని ఆయన ఆరోపించారు. నిజమైన ఓటరుకు తప్పనిసరిగా న్యాయం చేకూరేల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. టిడిపి, జనసేన, మరొక పార్టీ అని వేరుబందం చూపి ఓట్లు తొలగించే విధంగా అధికారులు కుట్ర పన్నితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. అలాగే వలస కూలీలు పేరుతో ఓట్లను తొలగించే కుట్రకు అధికారులు చేస్తే పరిస్థితులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారుఅధికారులు నిష్పక్షపాతంగా డబల్ ఎంట్రీలను కానీ దొంగ ఓట్లను కానీ అవకాశం లేకుండా చూడాలని తెలియజేశారు. అధికారులు వైసిపి నాయకుల ప్రలోభాలకు భయపడి లేని వాటిని ఉన్నట్లుగా ఉన్న వాటిని లేనట్లుగా తొలగించి కుట్రలు చేస్తే రాబోయే కాలంలో అధికారులు ఇబ్బందులు పడవలసి వస్తుందని సూచించారు. చంద్రబాబు సునామీలో వైసిపి కలిసి పోవడం ఖాయమని అన్నారు. అధికారులు ఇప్పుడు ఏ విధంగా ప్రవర్తించారో వచ్చేది మా ప్రభుత్వమేనని తప్పనిసరిగా అటువంటి వారికి తగిన విధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వారికి త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అంతేకాకుండావచ్చే ఎన్నికలు జీవితాలకు సంబంధించిందని, అధికారులు వైసిపి నాయకుల లబ్ధి కోసమో, బహుమతుల కోసమో ఆశపడి, అవకతవకలకు పాల్పడితే, రాబోయే రోజుల్లో అధికారులు ఇండ్లకే పరిమితమయ్యే చర్యలకు పూనుకోవడం జరుగుతుందని ఖరాఖండిగా హెచ్చరించారు

.వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం ప్రాజెక్టులపై సిద్ధ శుద్ధి లేదని, గతంలో గుండ్లకమ్మ ఐదో నెంబర్ గేటు ఊడిపోతే ఇంతవరకు జాడలేదని, మరల ఇప్పుడు మూడవ నెంబర్ గేటు పోవడంతో ఏ విధంగా రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తుందని ఆరోపించారు. ఈ పాత్రికేయ సమావేశంలో

టిడిపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మౌలాలి, ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కొప్పుల శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, బూదాల జాన్ డేవిడ్, గఫార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

## -ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య



పత్తికొండ: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్. మండగిరి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణం లో ఏర్పాటు చేసిన కార్తీక రైతు వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వనభోజనం మహోత్సవానికి ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి రెడ్డి, జగన్నాథం, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య లు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా కొనసాగించేందుకు రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పంట పొలాలకు సాగునీరు, మేలు రకం విత్తనాలు, పంపిణీ చేయాలని, పరపతి సౌకర్యం పండిన పంటలకు గిట్టుబాటు ధర, కరువులతో నష్టపోయినప్పుడు రైతాంగాన్ని ఆదుకోవడానికి చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యం తదితర అంశాలపై సుదీర్ఘంగా రైతులకు అవగాహన కల్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు సరైన మెలకువలు పాటించాలన్నారు. రాయలసీమ అంటే రతనాల సీమ అంటున్నారని, రాయలసీమలో రాళ్లు తప్ప రతనాలు ఎక్కడ కనపడడం లేదన్నారు. రాయలసీమ జిల్లాల్లో నిత్యం కరువులతో రైతులు అల్లాడుతున్నారని, కరువు పరిస్థితుల పై అవగాహన కల్పించేందుకు తాను రైతు సంఘాలతో కలిసి రాయలసీమ లో పర్యటిస్తానన్నారు. శాశ్వత కరువు నివారణకు రైతు సంఘాలు ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. రాజా సాహెబ్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాపతి, పెద్ద ఈరన్న, గౌరవ అధ్యక్షులు కారన్న, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వెంకట రాముడు, నాగరాజు, ధనుంజయ, బొంతి రాళ్ల సర్పంచ్ రవి మోహన్, చిన్నహుల్తి, మండగిరి, సర్పంచులు కేశవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోమశేఖర్, దేవన్న, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్. మండగిరి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్తీక రైతు వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వనభోజనం మహోత్సవానికి ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి రెడ్డి, జగన్నాథం, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య లు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా కొనసాగించేందుకు రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పంట పొలాలకు సాగునీరు, మేలు రకం విత్తనాలు, పంపిణి చేయాలని, పరపతి సౌకర్యం పండిన పంటలకు గిట్టుబాటు ధర, కరువులతో నష్టపోయినప్పుడు రైతాంగాన్ని ఆదుకోవడానికి చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యం తదితర అంశాలపై సుదీర్ఘంగా రైతులకు అవగాహన కల్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు సరైన మెలకువలు పాటించాలన్నారు. రాయలసీమ అంటే రతనాల సీమ అంటున్నారని, రాయలసీమలో రాళ్లు తప్ప రతనాలు ఎక్కడ కనపడడం లేదన్నారు. రాయలసీమ జిల్లాల్లో నిత్యం కరువులతో రైతులు అల్లాడుతున్నారని, కరువు పరిస్థితుల పై అవగాహన కల్పించేందుకు తాను రైతు సంఘాలతో కలిసి రాయలసీమ లో పర్యటిస్తానన్నారు. శాశ్వత కరువు నివారణకు రైతు సంఘాలు ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. రాజా సాహెబ్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాపతి, పెద్ద ఈరన్న, గౌరవ అధ్యక్షులు కారన్న, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వెంకట రాముడు, నాగరాజు, ధనుంజయ, బొంతి రాళ్ల సర్పంచ్ రవి మోహన్, చిన్నహుల్తి, మండగిరి, సర్పంచులు కేశవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోమశేఖర్, దేవన్న, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జి.ఓ.నెం.512 ను వెంటనే ఉపసంహరించుకోవాలి

## -బి.టి.నాయుడు,యం.యల్.సి,న్యాయవాది,తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు



కర్నూలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి పరిపాలనానుభవం,అవగాహన రాహిత్యం కారణంగా తన పిచ్చిచేష్టలతో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రాష్ట్రంలో పిచ్చితుగ్లక్ పాలనను తలపింపచేస్తూన్నారని, ఆరిపోయే దీపానికి వెలుతురెక్కువ అన్నట్లు,ఇక మూడు నెలలుండే జగన్ పిచ్చి పిచ్చి జి.ఒలు తెస్తున్నారనీ, రిజిస్ట్రేషన్స్ విషయంలో 2.0 విధానాన్ని తీసుకొని వచ్చారనీ,ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన జి.ఒ.నెం. 512 ఇందుకు నిదర్శనం ప్రముఖ న్యాయవాధి,కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, యం.యల్.సి.బి. టి.నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సివిల్ ప్రొసిడింగ్స్ కోర్టు చదివినటువంటి న్యాయవాదులే ఈ భూ వివాదాలను పరిష్కరించేందుకు సంవత్సరాలు పడుతుందనీ అన్నారు. ఇటు న్యాయవ్యవస్థను,అటు రెవెన్యూ వ్యవస్థను అయోమయానికి గురిచేసే ఈ 512 జి.ఒ.ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉ పసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ జి.ఒ.ను రద్దు చేయాలనీ కోరుతూ గత కొన్ని రోజులుగా న్యాయవాదులు కొనసాగిస్తున్న దీక్షలకు తెలుగుదేశంపార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. న్యాయవ్యవస్థకున్న అధికారాలను హరించేవిధంగా భూ వివాదాలకు సంభదించిన సివిల్ కేసులన్నింటిని రెవెన్యూ పరిధిలోకి తీసుకొనివచ్చే వీలుకల్పిస్తున్న ఈ జి.ఒ.512వల్ల ఇప్పటికే పని ఒత్తిడులతో సతమతమౌతున్న రెవెన్యూ పరిధిలోని కలెక్టర్,జాయింట్ కలెక్టర్, ఆర్.డి.ఓ. యం.ఆర్.ఓలు సమయాభావంతో రెవెన్యూ శాఖ పరిధిలోని ఎన్నో సమస్యలు పెండింగులో ఉంటున్నాయి. దీనికి తోడు ప్రస్తుతం భూవివాదాలకు సంభందిచిన అంశాలను వారి పరిధిలోకి తెస్తే వారి పరిస్థితి రెండిటికి చెడ్డ రేవడిలా మారుతుందనీ చెప్పారు. దీనివల్ల ప్రజలు మరిన్ని ఎబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనీ ఆయన వివరించారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సామాన్య,పేద,మధ్య తరగతి ప్రజలు తమకున్న కొద్ది,గొప్పా ఉన్న భూములను పెత్తందారులు భలవంతులైన వారు బలవంతంగా పేదల భూములను దౌర్జన్యంగా లాక్కునే వీలు ఏర్పడుతుందనీ పేర్కొన్నారు. ఈ కారణంగా పేద ప్రజలు తమ భూములను కొల్పోయే ప్రమాదం నెలకొందని,దీనికి తోడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో చేపట్టినటువంటి భూముల రీ సర్వే పేరుతో కొన్ని స్థలాలలో రెడ్ మార్క్ పెడుతున్నారు. దీని పరిష్కారానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది.

అలాగే రెవెన్యూ సిబ్బంది చేస్తున్న పొరపాట్ల కారణంగా కొంతమంది తమ పూర్వికుల నుండి అనుభవిస్తున్న భూములను కూడా రీ సర్వే పేరుతో కొలతలు తక్కువచేసి రికార్డులు చేస్తూ,ప్రజ లను తీవ్ర ఆవేధనకు గురిచేస్తూ తమ చూట్టు తిప్పుకుంటున్నారని అన్నారు. దీనివల్ల కూడా సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారనీ, ప్రభుత్వం చేస్తున్న ఈ భూ వివాదాల సమస్యల పరిష్కారాన్ని కేవలం న్యాయవ్యవస్థ ద్వారానే పరిష్కరించే విధంగా ఒత్తిడి తీసుకొని వచ్చేందుకు రాష్ట్రంలోని మేధావులు, విధ్యావంతులు, ప్రజానీకరం,విధ్యార్థులు న్యాయవాదులు చేస్తున్న ఈ పోరాటానికి మద్దతుగా నిలువాలనీ,రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్రెడ్డి చేస్తున్న చీకటి జి.ఒ. 512ను రద్దు చేసేంతవరకు పోరాడాలనీ ఆయన పిలుపునిచ్చారు.

# టిడిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## -టి.జి భరత్



కర్నూలు యువతకు మంచి భవిష్యత్తు కావాలంటే తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శనివారం నగరంలోని మౌర్యఇన్లో హెచ్.డి.ఆర్ యూత్ నాయకుడు శివ ఆధ్వర్యంలో జనార్ధన్ తో పాటు భారీగా యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం 6వ వార్డుకు చెందిన మాలిక్ బాషాతో పాటు పలువురు స్థానికులు టిడిపి నేత ఇబ్రహీం ఆద్వర్యంలో టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి యువకులు సరైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను యువత అర్థంచేసుకొని ప్రజల్లో కూడా చైతన్యం తీసుకురావాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే యువత భవిష్యత్తుకు మంచి మార్గం తీసుకొస్తారన్నారు. ఇక కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. కర్నూలుకు వివిధ కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని సాధ్యాసాధ్యాలను వివరించారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు తెలియజెప్పాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, కిరణ్, నవీన్, ముక్తియార్, శంకర్, అనిల్, వినోద్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మెహబూబ్, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల



ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పట్టణంలో శివన్న నగర్ నందు శనివారం సాయంత్రం 7:00 గంటలకు తెలుగు వారి ఆరాధ్య గాయకులు, గాన గంధర్వులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి 101 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మిగనూరు పట్టణ సంగీత కళాకారులు ఆధ్వర్యంలో.. పట్టణ ప్రముఖుల సహకారంతో సంగీత మహోత్సవములను ఘనంగా నిర్వహించారు. ఈ వేదికపై మునిసిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివకుమార్ పాడిన ఘంటసాల పాటలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎమ్మిగనూరు పట్టణ సంగీత కళాకారుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులతో పాటు టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్ తదితరులు హాజరై సంగీత కళాకారులను అభినందించారు.

# బొల్లవరంలో టీడీపీ జెండావిష్కరణ

## -గౌరుచరిత రెడ్డి,మాజీ ఎమ్మెల్యే,పాణ్యం ఇంచార్జి



కల్లూరు పాణ్యం నియోజకవర్గ ,కల్లూరు మండలం,బొల్లవరం గ్రామంలో శనివారం మాజీ ఎమ్మెల్యే,పాణ్యం టిడిపి ఇంచార్జి గౌరుచరిత రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జెండా ఆవిష్క రిం చారు .అనంతరం ఇంటింటి ప్రచారంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బొల్లవరం గ్రామ నాయకులు సర్పంచ్ జయాన్న గౌడ్,విజయ్ కుమార్,బివిజీ మస్తాన్ నాయుడు, పి.వి.రమణ రెడ్డి,యం.మదు, పి.లక్ష్మన్న,జానకి రాముడు,వెంకటేశ్వర్లు, దున్నపోతుల మస్తాన్ నాయుడు, సురేంద్ర,కల్లూరు మండల అధ్యక్షులు డి. రామాంజనేయులు,నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, కల్లూరు మాజీ ఎంపీపీ వాకటి మాధవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్,మైనారిటీ నాయకులు దొడ్డిపాడు బాషా,ఖాసిం,పుసులురు కృష్ణ,మాజీ సర్పంచ్ సుందరం,లక్ష్మీపురం రాధాకృష్ణ రెడ్డి,శేఖర్ కళ్యాణ్,బస్థిపాడు రాజు,మాజీ ఎంపిటిసి లక్ష్మన్న,ఐటీడిపి మదు, రేమదురు రామ నాయుడు,టీడీపీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులు(డ్రైవర్లు), వాహనదారుల సమస్యలపై అవగాహన సదస్సు




కర్నూలు కర్నూలు నగరంలో గల ఆటో (కారి ్మకులు) డ్రైవర్లు ,వాహ నదారులు గత కొంతకాలంగా ఆర్ టిఏ,ట్రాఫిక్ పోలీస్,మునిసిపల్ శాఖ అధికారుల వలన వివిధ రకాలుగా అధిక మొత్తంలో ఫైన్లు వేయడం వలన,మాట్రిక్స్ సెన్సార్ కెమెరాల ద్వారా ఈ-చలానాలు వేయడం వలన,ఆటో స్టాండ్ స్థల వివాదాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతరత్రా సమస్యల వలన ఆటో కార్మికులు(డ్రైవర్లు) మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఆర్థిక,మానసిక కష్టాలు ఇబ్బందులకు గురవుతున్న విషయంపై నగరంలోని పాత కంట్రోల్ రూమ్,మునిసిపల్ హై స్కూల్ గ్రౌండ్ లో నేడు ఉదయం గం.9-00 లకు సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .సమావేశానికి ఆర్ టిఓ,ట్రాఫిక్ పోలీస్,డిఎస్పీ, మునిసిపల్ కమీషనర్,ప్రభుత్వ ఉన్నత అధికారులు హాజరువుతున్నట్లు చెప్పారు. కావున సమావేశానికి వివిధ ఆటో సంఘాల నాయకులు, కార్మికులు(డ్రైవర్లు), వాహనదారులు, ప్రజలు పాల్గొని ఈ - చలానా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు.

# 2023 బిజినెస్

## ఈ బైక్ కొనుగోలుపై రూ.60,000 డిస్కౌంట్..

జపనీస్ బైక్ తయారీ సంస్థ కవాసకి భారతీయ మార్కెట్లో అమ్మకాలను పెంచుకోవడానికి, కొత్త కస్టమర్లను ఆకర్శించడానికి ఇయర్ ఎండ్ ఆఫర్స్ ప్రకటించింది. ఎంపిక చేసిన కొన్ని బైక్స్ మీద కంపెనీ రూ.20,000 నుంచి రూ. 60,000 వరకు డిస్కౌంట్స్ అందిస్తోంది. మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం కవాసకి వెర్సిస్ 650 అడ్వెంచర్ టూరర్



కొనుగోలుపై సంస్థ రూ. 20,000 తగ్గింపుని అందిస్తోంది. రూ. 7.77 లక్షల ధర వద్ద లభించే ఈ బైక్ డిస్కౌంట్ తరవాత రూ. 7.57 లక్షలకు కొనుగోలు చేయవచ్చు.నింజా 650 స్పోర్ట్‌బైక్ కొనుగోలుపైన కవాసకి రూ. 35,000 తగ్గింపుని అందిస్తోంది. దీంతో రూ. 7.16 లక్షల ధర వద్ద ఉన్న ఈ బైకుని రూ. 6.81 లక్షలకు సొంతం చేసుకోవచ్చు. కంపెనీ అందించే గరిష్ట మొత్తం రూ. 60,000. ఈ డిస్కౌంట్ కేవలం వల్కన్ క్రూయిజర్‌పై మాత్రమే లభిస్తుంది.

# వారంలో 90గంటలు పని చేశా

## ఇన్ఫోసిస్ మూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి దేశ యువత వారంలో 70గంటలు పని చేయాలని సూచించిన విషయం తెలిసిందే. అయితే, ఈ వ్యాఖ్యలపై పెను దుమారం రేగింది.ఆయన వ్యాఖ్యలపై ఐటీ ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. మరికొందరు ఆయన వ్యాఖ్యలను సమర్థిం చారు. తాజాగా ఆయన మరోసారి పని గంటలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నారాయణ మూర్తి మాట్లాడుతూ.. తాను ఇన్ఫోసిస్‌లో వారంలో 85-90 గంటలు పని చేసిన సందర్భాలున్నాయన ఆయన.. ఆ కష్టం వ్యర్థం కాలేదన్నారు.కంపెనీని స్థాపించిన సమయంలో వారానికి 70గంటలు అంతకంటే ఎక్కువ సమయం పని చేశానని చెప్పారు. 1994 వరకు వారానికి 85 నుంచి 90 గంటలు పని చేశానన్నారు. వారంలో ఆరు పనిదినాలు ఉండేవన్నారు. ఉదయం 6.20 గంటలకు ఆఫీసుకు చేరుకుంటే.. రాత్రి 8.30 గంటల సమయంలో ఆఫీసు నుంచి బయలుదేరే వాడినని తెలిపారు. నా 40సంవత్సరాలకుపైగా వృత్తి జీవితంలో.. వారానికి 70గంటలు పని చేశానని తెలిపారు. పేదరికం నుంచి బయట పడేందుకు ఏకైక మార్గం చాలా కష్టపడి పని చేయడమేనని తన తల్లిదండ్రులు తనకు నేర్పించారని.. తాను అవే పాటించానన్నారు ఇంతకు ముందు అక్టోబర్‌లో నారాయణ మూర్తి మోహన్‌దాస్ పాయ్‌తో జరిగిన 'ది రికార్డ్ అనే పాడ్‌కాస్ట్'లో నారాయణ మూర్తి 70 పని గంటలపై కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. చైనా, జ పాన్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో భారత్ పోటీపడాలంటే పని వేళలతో పాటు పని ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్ ప్రజలు తమ దేశాల అభివృద్ధిపై దృష్టి సారించాయని, ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు ఆ దేశాల్లో అనేక వారాల పాటు అదనంగా గంటల పాటు పని చేశారన్నారు. భారత్‌లోనూ యువత పాటించాలని సూచించారు. నారాయణమూర్తి వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పలువురు ఆయన వ్యాఖ్యలను వ్యతిరేకించగా.. మరికొందరు స్వాగతించారు.

# మార్కెట్లు భారీ జంప్

## గతవారం 1,375 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్(మార్కెట్ సమీక్ష)




ముంబై : దేశీయ స్టాక్‌మార్కెట్లు సరికొత్త రికార్డులతో దూసుకెళ్తున్నాయి. గతవారం నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, జీడిపి గణాంకాలు, క్రూడ్ ఆయిల్ ధరల తగ్గుముఖం వంటి పలు అంశాలు మార్కెట్ లాభాలకు కారమయ్యాయి.మొత్తానికి గత వారం మార్కెట్లు భారీ జంప్ చేశాయి. గతవారం ఐదు సెషన్లలో బిఎస్ఇ సూచీ సెన్సెక్స్ 1,375 పాయింట్లు అంటే 2 శాతం పెరిగింది. సోమవారం 68,451 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్, ఆఖరి రోజు శుక్రవారం 69,840 పాయింట్ల వద్ద ముగిసింది. శుక్రవారం కూడా దేశీయ స్టాక్‌మార్కెట్లు లాభాల జోరును కొనసాగించాయి. మార్కెట్ సూచీలు సరికొత్త ఆల్ టైమ్ హైని నమోదు చేశాయి.మార్కెట్ ముగిసే సమాయనికి సెన్సెక్స్ 303.91 పాయింట్లు పెరిగి 69,825.60 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 68.25 పాయింట్లు పెరిగి 20,969.40 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో 19 పెరగ్గా, 11 క్షీణించాయి. సెన్సెక్స్‌లో అత్యధికంగా లాభపడిన షేర్లలో హెచ్‌సిఎల్ టెక్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ ఉన్నాయి. ఐటిసి, ఎంఅండ్‌ఎం, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్ షేర్లు నష్టపోయాయి. డిసెంబర్ 3న నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బిజెపి విజయాలు మార్కెట్‌కు ఉత్సాహాన్ని ఇచ్చాయి

. లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో బిజెపి గెలుపొందింది. దీంతో 2024 లోక్‌సభ పోరులో నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి సులభంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని స్టాక్ మార్కెట్ వర్గాలు విశ్వాసం ఏర్పడింది.పెట్టుబడిదారులు, అభివృద్ధిని కోరుకునే ప్రజలకు స్థిరమైన ప్రభుత్వం, విదేశాల నుండి వచ్చిన వ్యక్తులతో మంచి వ్యాపారం చేయగల ప్రభుత్వం అవసరమవుతుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రెండుసార్లు మోడీ వ్యాపారం బాగా పుంజుకుంది. మరోవైపు చైనా తర్వాత విదేశీ పెట్టుబడిదారులు భారతదేశం వైపు మొగ్గు చూపారు. ఇది మార్కెట్లకు సానుకూలంగా మారింది. సోమవారం నాటి మార్కెట్ సెన్సెక్స్ చారిత్రాత్మక గరిష్టాలకు చేరుకుంది. దీంతో పాటు అంతర్జాతీయంగా చూస్తే ఇంధనానికి డిమాండ్ పెరిగినప్పటికీ, ముడి చమురు ధర తగ్గింది. బ్రెంట్ క్రూడ్ 78.36 డాలర్లకు చేరుకుంది.చమురు ధరలు తగ్గడం స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపింది. భారత్ 2030 సంవత్సరం నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ ఎస్ అండ్ పి నివేదిక వెల్లడించింది. ఇటీవల 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే లక్ష్యాన్ని సాధించగా, 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ వేగంగా పయనిస్తోంది. 2030 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని రేటింగ్ ఏజెన్సీ ఎస్ అండ్ పి అంచనా వేసింది. 2026-27 నాటికి భారత ఆర్థిక వృద్ధి రేటు 7 శాతానికి చేరుకుంటుందని పేర్కొంది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జిడిపి 6.4 శాతంగా ఉండబోతోందని ఏజెన్సీ తన గ్లోబల్ క్రెడిట్ ఔట్‌లుక్ 2024 నివేదికలో వెల్లడించింది. గతేడాది జిడిపి 7.2 శాతం నమోదైంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇది 7 శాతానికి చేరుకుంటుందని, 2030 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించేందుకు మార్గం సుగమం అవుతుందని ఏజెన్సీ అంచనా వేసింది.

భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ మాత్రమే ముందున్నాయి. అమెరికా జిడిపి 26.46 ట్రిలియన్ డాలర్లు, చైనా జిడిపి 19.37 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. దీని తరువాత జర్మనీ, జపాన్ ఆర్థిక వ్యవస్థ వరుసగా 4.3 ట్రిలియన్ డాలర్లు, 4.4 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.



# రెండో టెస్టులో న్యూజిలాండ్ చిరస్మరణీయ విజయం.. సిరీస్ సమం

బంగ్లాదేశ్ గడ్డపై జరుగుతున్న టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ బోణీ కొట్టింది. కీలకమైన రెండో టెస్టులో థ్రిల్లింగ్ విక్టరీతో సిరీస్ సమం చేసింది.మ్యాచ్‌లో టిమ్ సౌదీ సేన 4 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్(40 నాటౌట్) మరోసారి కీలక ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. అతడికి మిచెల్ శాంట్నర్(35 నాటౌట్) ధనాధన్ ఆటతో అండగా నిలిచాడు.స్వల్ప ఛేదనలో కేన్ విలియమ్సన్(11), డారిల్ మిచెల్(19), టామ్ బండిల్(2) చేతులెత్తేశారు. దాంతో, కివీస్ ఓటమి ఖాయమనుకున్నారంతా. కానీ, ఫిలిప్స్, శాంట్నర్ అద్భుతం చేశారు. వీళ్లిద్దరూ ఏడో వికెట్‌కు 70 రన్స్ జోడించి బంగ్లాదేశ్ ఆశలపై నీళ్లు చల్లారు. దాంతో, సౌతీ బృందం రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది.నాలుగో రోజు తొలి సెషన్‌లోనే కివీస్ స్పిన్నర్లు బంగ్లాదేశ్ ఆటకట్టించారు. అజాజ్ పటేల్ 6 వికెట్లతో, మిచెల్ శాంటర్న్ 3 వికెట్లు తీయడంతో.ప. అతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే కుప్పకూలింది. 138 పరుగుల ఛేదనలో కివీస్ కష్టాల్లో పడింది. ఆదుకుంటారనుకున్న కేన్ విలియమ్సన్(11), డారిల్ మిచెల్(19), టామ్ బండిల్(2) నిరాశపరిచారు. అప్పుడు తొలి ఇన్నింగ్స్‌లో 87 పరుగుల విలువైన ఇన్నింగ్స్ ఆడిన ఫిలిప్స్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ నిలబడ్డాడు. శాంట్నర్‌తో కలిసి ఏడో వికెట్‌కు 70 రన్స్ జోడించి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

## టీ10 క్రికెట్‌లో పెను సంచలనం.. మొదటి ఓవర్‌లోనే హ్యాట్రిక్.. 6 పరుగులిచ్చి 5 వికెట్లు..



అబుదాబి వేదికగా జరుగుతున్న యూరోపియన్ క్రికెట్ సిరీస్(ఈసీఎస్) టీ10 క్రికెట్‌లో పలు ప్రపంచ రికార్డులు నమోదు అవుతున్నాయి. మొన్న కాటలున్యా జాగ్వార్ ఆటగాడు హమ్జా సలీమ్‌దార్ కేవలం 43 బంతుల్లో 14 ఫోర్లు, 22 సిక్సురు బాది 193 చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే.తాజాగా న్యూయార్క్ స్ట్రైకర్స్ తరుపున ఆడుతున్న వెస్టిండీస్ స్పిన్నర్ అకేల్ హొసేన్ సంచలన ప్రదర్శన చేశాడు.

రెండు ఓవర్లు మాత్రమే వేసిన అకేల్ హొసేన్ ఆరు పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇందులో హ్యాట్రిక్ వికెట్లు తీయడం విశేషం. క్వాలిఫయర్ 1లో భాగంగా న్యూయార్క్ స్ట్రైకర్స్‌తోమొరిస్‌విల్లే సాంప్ ఆర్మీ తలపడింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూయార్క్ స్ట్రైకర్స్ నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 125 పరుగులు చేసింది. అఫ్గానిస్థాన్ ఆటగాడు అయిన రహ్మానుల్లా గుర్బాజ్ 28 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఐదు సిక్సర్లు బాది 56 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు సాధించడంలో సాయం చేశాడు.: మూడేళ్ల నష్టాలు ఒక్క సిరీస్‌తో దూరం..! మరో మూడేళ్ల వరకు ఢోకా లేదు..!అనంతరం 126 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మొరిస్‌విల్లే సాంప్ కు అకేల్ హొసేన్ కోలుకోలేని దెబ్బ కొట్టాడు. అతడు తన మొదటి ఓవర్‌లో మూడో బంతికి ఆండ్రీస్ గౌస్(0)ను క్లీన్ చేశాడు. నాలుగో బంతికి విధ్వంసకర వీరుడు డెవాల్డ్ బ్రెవిస్ (0) వికెట్‌ను పడగొట్టాడు. ఇక ఐదో బంతికి ఇబ్రహీం జద్రాన్ (0) లను ఔట్ చేసి హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టాడు. ఆ తరువాత తన రెండో ఓవర్‌లో ఫాఫ్ డుప్లెసిస్ (8 పరుగులు), నజీబుల్లా జద్రాన్ (4 పరుగులు) లను ఔట్ చేశాడు.మొత్తంగా తన రెండు ఓవర్ల కోటాలో 6 పరుగులు మాత్రమే ఇచ్చిన అకేల్ హొసేన్ 5 వికెట్లు పడగొట్టాడు.

## లవంగాలు, కర్పూరంతో రూమ్ ఫ్రెష్‌నర్.. ఇలా చేసుకోండి



వంటింటి చిట్కాలు

కొద్దిగా మెంతిపిండి, కొద్దిగా అన్నం వేసి నానిన బియ్యాన్ని గ్రైండ్ చేస్తే అప్పం మరింత మృదువుగా వస్తుంది.

ఎంతో తియ్యగా ఉండే అరటిపండ్లపై ఫ్రూట్‌ఫ్లైస్ వాలుతూ చిరాకు పెడుతుంటాయి. అయితే మార్కెట్ నుంచి అరటిపండ్లు తెచ్చిన వెంటనే శుభ్రంగా కడిగి తుడిచి పెట్టుకుంటే ఫ్రూట్‌ఫ్లై ఒకటీ వాలదు.

అరకప్పు వంటసోడాలో నీళ్లు పోసి పేస్టులా కలపాలి. ఈ పేస్టుని అవెన్‌లో లోపలి భాగంలో రాయాలి. హీటింగ్ కాయిల్స్, ఫ్యాన్ బ్లేడ్స్, లైట్స్ మీద రాయకూడదు. కింద, సైడు గోడలకు రాసి రాత్రంతా ఉంచేయాలి. ఉదయాన్నే కాటన్ వస్త్రంతో వంటసోడాని తుడిచేయాలి. సోడా పూర్తిగా పోయిన తరువాత నీటిలో కలిపిన వెనిగర్‌తో మరోసారి తుడవాలి. ఇలా చేస్తే అవెన్‌లో పేరుకుపోయిన మురికి, అవెన్ గోడలకు పద్ద మచ్చలూ పోయి కొత్త దానిలా మెరుస్తుంది.

అంగుళం దాల్చిన చెక్క, నాలుగు లవంగాలు, నాలుగు కర్పూరం బిళ్లలను మెత్తగా దంచి పొడిచేయాలి. ఈ పొడిలో కొద్దిగా నీళ్లు, కొద్దిగా నూనె వేసి ద్రవంలా మర్చాలి. ఈ ద్రవాన్ని ఖాళీ అయిన దోమల రిపెలర్స్, ఆల్ అవుట్ లాంటి డబ్బాల్లో వేసి ప్లగ్‌లో పెట్టి స్విచ్ ఆన్ చేస్తే రూమ్ అంతా సువాసన వస్తుంది. ఇది సహజసిద్ధమైన రూమ్ ఫ్రెష్‌నర్‌గా పనిచేస్తుంది.

# రజినీ 170 సినిమా టైటిల్ ఆయన పుట్టినరోజే లాంఛ్?

జైలర్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే తలైవా 170తో రజినీ బిజీగా ఉన్నాడని తెలిసిందే. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్‌ను రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న లాంఛ్ చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యథార్థ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో రజనీ బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడే పోలీసు అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. ఈ మూవీలో గురు ఫేం రితికా సింగ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఈ చిత్రంలో రానా దగ్గుబాటి, ఫహద్ ఫాసిల్, మంజువారియర్, దుషారా విజయన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తలైవా 170 మూవీ 2024లో థియేటర్లలో సందడి చేయనుంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేళ్ సిల్వర్ స్క్రీన్‌పై తలైవాను ఎలా చూపించబోతున్నాడని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు



# ఆయన ప్రత్యేకమైన వ్యక్తి

– మీనాక్షిచౌదరి



అభిమానులతోపాటు నేను కూడా 'గుంటూరు కారం' సినిమాకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అందరి ఎదురుచూపులకూ సరైన సమాధానం ఇచ్చే సినిమా 'గుంటూరుకారం' అని అందాలభామ మీనాక్షిచౌదరి అంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'గుంటూరుకారం' సినిమా గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'సూపర్‌స్టార్‌తో సినిమా ఛాన్స్ రాగానే నా ఆనందానికి అవధులు లేవు. తొలిరోజు చాలా టెన్షన్ పడ్డాను. పైగా ఫస్ట్‌డే ఫస్ట్ షాట్ ఆయనతోనే చేశాను. నా భయాన్ని గమనించి, 'ఎందుకు టెన్షన్ పడుతున్నావు. కూల్‌గా ఉండు.. కావాలంటే కాసేపు టైమ్ తీస్కో.. ఏం కాదు..' అంటూ ధైర్యం చెప్పారు. స్నేహపూర్వకమైన ఆయన ప్రవర్తన నాలో భయాన్ని పోగొట్టేసింది. నిజంగా మహేశ్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఆయన ఫ్యామిలీపర్సన్. మంచి వ్యక్తి.. ప్రత్యేకమైన వ్యక్తి. ప్రతిఒక్కరినీ గౌరవిస్తారు. అందుకే ఆ స్థాయిలో ఉన్నారు' అంటూ పొగడ్తలతో ముంచెత్తింది మీనాక్షి చౌదరి. 'గుంటూరుకారం' సంక్రాంతికి విడుదల కానున్న విషయం తెలిసిందే.


# సమంతలో మార్పు దేనివల్ల వచ్చిదంటే

ఇటీవల ఖుషి సినిమాతో అలరించిన సమంత సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చారు. మయోసైటిస్ వ్యాధితో బాధపుడుతున్న ఆమె విదేశాల్లో చికిత్స తీసుకుని ప్రస్తుతం రిలాక్స్ మోడ్‌లో ఉన్నారు. కుదిరినప్పుడు ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్తున్నారు. తాజాగా ఆమె చిన్న పిల్లల స్కూల్‌లో దర్శనమిచ్చింది. వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. ఈ విషయాన్ని ఆమె తన ఇనస్టాగ్రామ్‌లో పంచుకున్నారు. జూబ్లీహిల్స్‌లోనే ఓ ప్రీ స్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్‌లో సామ్ పాల్గొన్నారు. దానికి సంబంధిత ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ??ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక పిల్లాడు, ఒక టీచర్ మాత్రమే ఈ ప్రపంచాన్ని మార్చగలరు' అని పోస్ట్ చేసింది. ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.



# ఆ సినిమా నటిగా నా ఆకలి తీర్చింది రష్మిక

సినిమాలమీద సినిమాలు సైన్ చేసుకుంటూ, విజయాలపై విజయాలు సాధిస్తూ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది రష్మిక. ప్రస్తుతం ఆమె నటించిన 'యానిమల్' ఓ సంచలనం. అందులో రష్మిక నటన గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటివరకూ గ్లామర్ డాల్‌గా మాత్రమే అలరించిన నేషనల్ క్రష్.. తొలిసారి అభినయతారగా కూడా అలరించిందంటూ విమర్శకులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక రష్మిక నటిస్తున్న సినిమాల విషయానికొస్తే.. 'పుష్ప–2' షూటింగ్ ప్రస్తుతం జరుగుతున్నది. అందులో 'శ్రీవల్లి'గా మరోసారి మురిపించనున్నది రష్మిక. మరోవైపు గీతా ఆర్ట్స్ నిర్మిస్తున్న 'ది గర్ల్‌ఫ్రెండ్' ఉండనే ఉంది. త్వరలో మరో సినిమా ఎనౌన్స్‌మెంట్ కూడా రానుంది. ఈ విధంగా శరవేగంగా సినిమాలు చేసుకుంటూ ముందుకెళ్తున్నది రష్మిక. తాను చేయబోతున్న పాత్రలు, సినిమాల గురించి ఇటీవల రష్మిక మాట్లాడుతూ 'అవకాశాలు వస్తున్నాయి కదా అని ఏ సినిమా పడితే ఆ సినిమా చేయను. కథ నచ్చాలి. పాత్ర నచ్చాలి. పనిచేసే వ్యక్తులు నచ్చాలి. ఆ తర్వాతే రెమ్యునరేషన్. నా అదృష్టం బావుంది. మంచి సినిమాలు వస్తున్నాయి. ముఖ్యంగా 'యానిమల్' సినిమా ఇచ్చిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. నటిగా నా ఆకలి తీర్చిన సినిమా అది' అని చెప్పుకొచ్చింది రష్మిక.




# ఆసక్తి రేపుతున్న కలశ మూవీ ట్రైలర్



చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ లో బిగ్ బాస్ ఫేమ్ భాను శ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో నటించిన కలశ మూవీ రిలీజ్ కు రెడీ అవుతోంది.కొండా రాంబాబు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను చిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించగా ఇటీవల ఈ సినిమా టీజర్ రిలీజ్ అయ్యి సినిమా పై మరింత అంచనాలను పెంచింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను స్టార్ డైరెక్టర్ మలినేని గోపీచంద్ ఆవిష్కరించి చిత్ర యూనిట్ కి కంగ్రాట్స్ చెప్పారు. ఈ సందర్భంగా దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడుతూ కలశ మూవీ ట్రైలర్ చాలా బాగుంది, ఈ సినిమా థ్రిల్లరా? లేక హర్రరా ? అనేది తెలియకుండా తెలివిగా కట్ చేశారు. 'ఒప్పందాలుకలశ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టి డైరెక్ట్ చేసిన దర్శకుడు రాంబాబుకి అల్ ది బెస్ట్, ఈ సినిమా డిసెంబర్ 15 న రిలీజ్ అవుతుంది తప్పకుండా చూడండని అన్నారు. ఇక హీరోయిన్ భానుశ్రీ మాట్లాడుతూ డిసెంబర్ 15 మా కలశ రిలీజ్ అవుతుంది, మీ బ్లెస్సింగ్స్ కావాలి అని అన్నారు. హీరోయిన్ సోనాక్షి వర్మ మాట్లాడుతూ కలశ మూవీ ట్రైలర్ ను డైరెక్టర్ మలినేని గోపీచంద్ రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది,

# త్రిష, చిరంజీవిలపై పరువునష్టం దావా




కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. త్రిషపై ఇటీవలే ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర దుమారం రేగాయి. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో తమిళ, టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలిచారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ ఆయన మాత్రం క్షమాపణలు చెప్పేదే లేదని తేల్చి చెప్పారు. అయితే, పరిస్థితి తీవ్రత నేపథ్యంలో తాజాగా త్రిషపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఆయన వెనక్కి తగ్గారు. ఈ మేరకు త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అయితే ఈ పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. ఈ వివాదం మగిసింది.. అంతా అయిపోయింది అనుకుంటున్న సమయంలో మరోసారి ఈ గొడవ కొత్త రూపం సంతరించుకుంది. త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పిన మరుసటి రోజు మన్సూర్ ఆలీ ఖాన్ మీడియా ముందు మాట్లాడుతూ.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలకు పరువునష్టం కింద నోటీసులు పంపిస్తున్నానంటూ ప్రకటించిన విషయం తెలిసిందే. చెప్పినట్లుగానే.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలపై శుక్రవారం మద్రాస్ హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. తన లాయర్ ధనంజయన్ ద్వారా కోటి నష్టపరిహారం చెల్లించాలని పిటిషన్‌లో కోరారు. ఇక ఈ పిటిషన్‌లో వీడియో మొత్తం చూడకుండా తన పరువుకు భంగం కలిగించారని మన్సూర్ అలీఖాన్ పేర్కొన్నాడు. ఈ కేసు డిసెంబర్ 11న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీష్ కుమార్ ధర్మాసనం ముందు విచారణకు రానుంది. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తమిళ నటుడు మన్సూర్ అలీ ఖాన్ 'లియో' మూవీపై మాట్లాడుతూ.. లియో చిత్రంలో త్రిష నటిస్తున్నారని నాకు తెలిసింది. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్న అయితే త్రిషతో నేను చేసే సన్నివేశాలలో ఒక్క సన్నివేశం అయినా బెడ్‌రూమ్ సీన్ ఉంటుందని అనుకున్నా. నా మునుపటి సినిమాల లాగానే ఈ సినిమాలో కూడా త్రిషను బెడ్రూమ్ కి తీసుకెళ్లవచ్చని అనుకున్నాను. కానీ అలా జరగలేదు. నేను ఇంతకుముందు చాలా సినిమాల్లో చాలా రేప్ సీన్లు చేశాను. రేప్ సీన్లు నాకు కొత్త కాదు. కానీ కశ్మీర్‌లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సెట్స్‌లో త్రిషను కనీసం నాకు చూపించలేదు. అంటూ మన్సూర్ కామెంట్స్ చేశారు.


# ఇది హాలీవుడ్‌నా... బాలీవుడ్‌నా?

విక్రమ్ వేద చిత్రం తర్వాత హృతిక్ రోషన్ నటిస్తున్న కొత్త సినిమా ఫైటర్. దీపికా పదుకుణే, అనీల్ కపూర్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుదంన్నారు. ఈ చిత్రం జనవరి 25న రిపబ్లిక్ డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వయాకామ్ 18 స్టూడియోస్ –మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్త నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ కు మంచి ఆదరణ లభించగా ఈ రోజు(శుక్రవారం) సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. మన దేశం నుంచి ఫస్ట్ టైం ఎవియేషన్ జానర్‌లో రూపొందుతున్న ఈఫైటర్ సినిమా టీజర్ ను చూస్తే హాలీవుడ్ టాప్ స్టార్ టామ్ క్రూజ్ నటించిన బ్లాక్ బస్టర్ సినిమా టాప్ గన్ తరహాలో రూపొందించి నట్లుగా తెలుస్తోంది. ఇందులోని యాక్షన్ సన్నివేశాలు, ఆ సినిమా రీతిలోనే హై టెక్నికల్ స్టాండర్డ్స్ తో చిత్రీకరించినట్టు తెలుస్తున్నది. మమ్మల్ని పట్టుకోవాలంటే? మీరు వేగంగా ఉండాలి అంటూ ఒకటి రెండు డైలాగ్స్, తో కట్ చేసిన ఈ టీజర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నది.





# రామ్‌చరణ్‌కు పాప్ గోల్డెన్ అవార్డ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు దక్కింది. అమెరికాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పాప్ గోల్డెన్ అవార్డ్సులో రామ్ చరణ్‌కు గోల్డెన్ బాలీవుడ్ యాక్టర్ అవార్డు దక్కింది. ఈ విషయాన్ని పాప్ గోల్డెన్ కమిటీ అధికారికంగా వెల్లడించింది. ఇక ఈ అవార్డు కోసం రామ్ చరణ్‌తో పాటు అదా శర్మ, విషెస్ బన్సల్, అర్జున్ మాథుర్, షారుఖ్ ఖాన్, దీపికా పదుకొనే, రిద్ధి డోగ్రా, రాశి ఖన్నా.. నామినేషన్స్ దక్కించుకోగా చరణ్‌ని ఈ అవార్డు వరించింది. ఇక ఆర్ఆర్ఆర్ సినిమాలో చరణ్ యాక్టింగ్‌కు నేషనల్ అవార్డు వస్తుందని మెగా అభిమానులు భావించారు. కానీ రామ్ చరణ్ నటనకి జాతీయ పురస్కారం దక్కలేదు. దీంతో మెగాపవర్ స్టార్